

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఇంటి నుండి బయటకు వెళ్లిన బాలిక అదృశ్యం ..!

### పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబసభ్యులు

**తాండూరు, నవంబరు 25, ప్రభాతవార్త :** ఇంటి నుండి బయటకు వెళ్లిన 9ఏళ్ల బాలిక అదృశ్యమైంది. ఈ సంఘటన తాండూరు మండలం కరణ్‌కోట్ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. కరణ్‌కోట్ పోలీసులు, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. కరణ్‌కోట్ గ్రామానికి చెందిన బక్క లాలమ్మ మనుమరాలు స్వాతి(9) స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 4వ తరగతి చదువుతొంది. ఈ నెల 22న సాయంత్రం 4గంటల సమయంలో ఉప్పు ప్యాకేట్ తీసుకువచ్చేందుకు సమీపంలోని కిరాణ షాపుకు వెళ్లి ఇంటికి తిరిగిరాలేదు. మనుమరాలు స్వాతి కోసం లాలమ్మ గ్రామంలో వెతుకుతుండగా అదే గ్రామానికి చెందిన సామెల్ బాలికను గుర్తు తెలియని వ్యక్తులు బైకు మీద తీసుకువెళ్లారని తెలిపాడు. దీంతో లాలమ్మ కరణ్‌కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సంఘటన గ్రామంలో కలకలం రేపింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికపై అత్యాచారనిందితుడికి 20 ఏళ్ల జైలు

**యాచారం, నవంబర్ 25, ప్రభాతవార్త** బాలికపై అత్యాచారయత్నం చేసిన వ్యక్తికి 20 ఏళ్లు కరగార శిక్ష 25 వేల రూపాయలు జరిమానా విధించిన సంఘటన యాచారం మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. సీఐ నరసింహ రావు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గడ్డ మల్లయ్యగూడ గ్రామానికి చెందిన వరికుప్పల మహేష్ (25) సరిగా కళ్ళు కనిపించని వ్యక్తి. గ్రామపంచాయతీ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నాడు. 13 మార్చ్ 2024 సాయంత్రం నాలు గున్నర గంట ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన ఇంటి పక్కల ఉన్న ఐదు సంవత్సరాల బాలికను ఒం టరిగా ఉన్నది చూసి మాయ మాటలు చెప్పి అత్యాచార యాత్నం చేయబోయాడు. భయభ్రాంతులకు గురై కేకలు వేయడంతో స్థానికులు కాపాడారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశా రు.స్పెషల్ సెషన్ జడ్జ్ హరీష పోక్సో ఆక్ట్ ప్రకారం నిందితుడికి 20 ఏళ్లు కఠిన కారాగార శిక్ష, 25 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కేసులో అడిషనల్ పీపీ అరుణ్ కుమా ర్, బదిలీపై వెళ్లిన యాచారం ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్, కానిస్టేబుల్స్ ఈ విషయంపై సమగ్రవంతంగా విచారణ జరిపారు.



రాష్ట్ర ఎస్టీ ,ఎస్సీ కమిషన్ కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

## లగచర్ల బాధితులకు విముక్తి కల్పించాలి

**పరిగి నవంబర్ 25 ప్రభాతవార్త :** లగచర్ల, రోటి బండ తండా ప్రజ ల వద్దకు ఘటన వివరాలు సేకరించేందుకు వెళ్తున్న ఎస్సీ ఎస్టీ కమి షన్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ మెం బర్స్ నీలా బాయ్, రాంబాబు నాయక్, డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌ను కలిసి లగచర్ల బాధితులకు విముక్తి కల్పించాలంటూ ఎల్.హెచ్.పి.ఎస్, భారత్ ముక్తి మోర్చా సామాజిక ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు.. లగచర్ల రైతులు రాజ్యాం గబద్ధంగా మేము సాగు చేసుకుంటున్నా భూములను ఇవ్వమంటూ అధికారులకు , వివిధ రాజకీయ పార్టీల నాయకులకు స్పష్టం చేశా రని, అనేకసార్లు రైతులను ఇబ్బందులకు గురి చేసి డ్రోన్ల ద్వారా బల వంతంగా సర్వే చేశారని, అనుకోకుండా దుర్ఘటన జరిగిందని, కొంతమంది చేసిన తప్పుకు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల రాజ కీయ లబ్దికొరకు గిరిజన రైతులను బలి తీసుకుంటున్నారని ప్రజా సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన జైల్లో ఉన్న రైతులపై కేసులు ఎత్తివేసి,విడుదల చేయాలని ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిషన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరాలని, ప్రజా సంఘాల నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి బి.ఎం.పి పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టా నాయక్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయక్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్, జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్, బిఎంపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు హరినాయక్, రాజన్న, దోమ మండల కార్యదర్శి గణేష్ నాయక్, ఆనంద్ నాయక్, గట్టుపల్లి రవి, శంకర్ నాయక్, కమల్ నాయక్, సేవ్య నాయక్ తాలూకా అధ్యక్షులు, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ తదితరులు ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తూ కమిషన్కు వినతిపత్రం అందించారు.

# వరి కొయ్యల దగ్ధం పర్యావరణానికి ముప్పు

### భూసారం పెరిగేందుకు కలియ దున్నడం మేలు

### మండల వ్యవసాయ అధికారి వీరస్వామి



వరి కంకుల ు కోస్తున్న యంత్రం

**కుల్కచర్ల, నవంబర్ 25, ప్రభాతవార్త :** వ్యవసాయంలో ప్రస్తుత కూలీలు కొరత ఉండడంతో రైతులు యంత్రాలను ఆశ్రయిస్తున్నారని, వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని మండల వ్యవసాయ అధికారి వీరస్వామి అన్నారు. వరి కోతలకు హార్వెస్టర్లను వినియోగిస్తుండడంతో గడ్డి వినియోగం తగ్గి పోతుందని, పశుసంపద ఉన్నవారు గడ్డిని సేకరిస్తుండగా మిగతావారు అలాగే పొలంలో వదిలేస్తున్నారని, తదుపరి పంటకు పొలాన్ని సిద్ధం చేసే క్రమంలో వరి కొయ్యల తో పాటు గడ్డిని దగ్ధం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల అవగాహన లోపంతో చేస్తున్న ఈ చర్యతో భూమిలోని అవశేషాలు, ఖనిజ లవణాలు నశించి, భూసారానికి ముప్పు పొంచి ఉందని అన్నారు. ఈ విషయమై రైతులకు మండల వ్యవసాయ అధికారి పలు సూచనలు, సలహాలు తెలియజేశారు.

**కాల్చడం వల్ల కలిగే నష్టాలు..**



పంట కోశాక నిప్పు పెడుతున్న రైతులు

వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. విప రీతమైన వేడితో భూమి సారంపోతుందని, ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం, దిగుబడి తగ్గిపోతుందన్నారు. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతినడంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని పంట దిగుబడులు తగ్గిపోతాయి. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కల్లాల దగ్గరే ఉంటే ధాన్యం కాలిపోయే ప్రమాదం ఉంది.

**కలియ దున్నితే లాభాలు..**

వరి కొయ్యలు నేలలో కలియ దున్నటం వల్ల సేంద్రీయ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది, దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో ముగిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి, ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవుతుంది. మొక్కలకు 2 శాతం నత్రజని, 4 శాతం ఫాస్పరస్ అదనంగా అందుతుంది, వీటితోపాటు జింకు, మాం గనీస్, ఇనుము, క్యాల్షియం లాంటి సూక్ష్మధాతువులు అంది పంటకు మేలు చేకూరుస్తాయి. పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందిం చాలి, తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్పేట్ చల్లాలి. దీంతో భూమి దెబ్బతినడం ంచి తప్పించడమే కాకుండా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచ వచ్చని దీనిపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.



జిల్లా ఎస్పీ నారాయణరెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న డీటీసీ ప్రిన్సిపల్ పీవి మురళీధర్, ఇతర అధికారులు

## డిటిసి అధికారులకు ఎస్పీ అభినందనలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** డీటీసీ అధికారులను జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి అభినందించారు. వికారాబాద్‌లోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో 271 మంది ట్రైనీ కాన్స్టేబుల్ లకు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా ట్రైనీ పోలీస్ అధికారులకు శిక్షణ ఇచ్చిన అధికారులతో సోమవారం జిల్లా ఎస్పీ సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, డీటీసీ లో 271 మందికి గాను 271 మంది ఇండోర్, ఔట్ డోర్‌తో పాటు అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత అవ్వడం చాల మంచి విషయమ న్నారు. సమాజంలో ఎల్లప్పుడు గురువులకు అత్యున్నత స్థానం ఉంటుం దని, 271 మందికి శిక్షణ అందించే అవకాశాన్ని గౌరవంగా భావించాలని తెలిపారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అన్ని విషయాలలో శిక్షణ అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపా రు. ట్రైనీ కాన్స్టేబుల్‌లు క్రమశిక్షణ, సమయపాలన కల్గిన ఉత్తమమైన పోలీస్ అధికారులుగా తీర్చిదిద్దడమే శిక్షణ యొక్క ముఖ్య లక్ష్యమని అన్నా రు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ ట్రైనీ కాన్స్టేబుల్‌లకు ఎక్కడ కూడ ఎలాంటి లోటు లేకుండా సాధారణ పౌరుడి నుండి అన్ని ఒడిదు డుకులను తట్టుకొని, పోలీస్ శాఖలో పని చేసే విధంగా తీర్చిదిద్దిన డీటీసీ ప్రిన్సిపల్ పీవీ మురళీధర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. విజయవం తంగా శిక్షణ పూర్తి అయిన సందర్భంగా జిల్లా ఎస్పీ కి డీటీసీ ప్రిన్సిపల్ మేమంటో అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ ప్రిన్సిపల్ పీవీ మురళీధర్, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సీఎల్ఐ వెంకట్రాం,ఆర్ఐ లు అం జాత్ పాషా, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం అభివృద్ధికి మరిన్ని నిధులు

### రూ.2.75 కోట్లతో అభివృద్ధి : ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్



ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానిస్తున్న క్రీడాకారులు

**షాద్‌నగర్, నవంబరు 25 (ప్రభాతవార్త) :** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా యువకులు ఆహ్వానిస్తే వెళ్లాను.. అక్కడ స్టేడియం పరిస్థితి చూశాను చాలా బాధేసింది. యువతను వారి భవిష్యత్తును పట్టించువాల్సిన గత ప్రభుత్వాలు క్రీడాకారుల పట్ల చూపించిన వివక్ష కనిపించింది. ఆనాడే హామీ ఇచ్చాను ఎమ్మెల్యేగా గెలిస్తే తప్ప కుండా షాద్‌నగర్ మినీ స్టేడియం అభివృద్ధిని చేపట్టాలని కృత నిశ్చ యంతో ఉన్నాను. ఎమ్మెల్యేగా గెలిచాను అది ఇప్పుడు సాధ్యమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా మొదటి విడతగా రెండు కోట్ల డెబ్బై ఐదు లక్షల రూపా యలు మినీ స్టేడియం రూపురేఖలు మార్చేందుకు ఉపకరిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మినీ స్టేడియం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించినందుకు స్థానిక క్రీడాకారుల సంఘం నాయకులు కబీర్ అహ్మద్, చిన్న, మహమూద్, సురేష్, దంగు రమణ, శ్రీపాల్, ప్రభు, మహేందర్, అఫ్రోజ్, రషీద్, మతిన్, ఖైసర్, జమీద్, కిరణ్, సతీష్, రామకృష్ణ, నరసింహ్మ, శ్రావణ్, తదితర క్రీడాకారులు సోమ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రూ.2.75 కోట్ల రూపాయలను స్టేడి యంలో అవసరమైన సదుపాయాల కోసం వినియోగించుకోవాలని, అవసరమైతే మరిన్ని నిధులను రెండో విడతగా సమకూర్చుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. 2034లో హైదరాబాద్ వేదికగా జాతీయస్థాయి ఒలంపిక్ క్రీడలు జరగబోతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి సమయంలో క్రీడాకారులు ఎందరో తమ ప్రతిభను కనబరిచి ఈ ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు పెద్దపీట వేశారని తెలిపారు. కొందుర్గు మండలంలో కూడా స్టేడియం నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూరు బస్వం, పురుషోత్తం రెడ్డి, ముబారక్ అలీఖాన్, మదన్‌మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాం తాల నుండి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావా ణిలో మొత్తం 113 దరఖాస్తులు రాగా, ఇతర సమస్యలకు సంబంధించిన ధరఖా స్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించిన ట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకుపంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షం లో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి,ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో..**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న డిఆర్ఓ హరిప్రియ, పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 25, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ధరఖాస్తు లను, ఫిర్యాదులను, వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. సోమ వారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ధరఖాస్తులను కలెక్టర్ డిఆర్ఓతో కలిసి స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 67ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. ధరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులను సంబంధిత శాఖల అధికా రులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. వాటిని ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రజావాణి ధరఖాస్తులకు అధికారులు ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండ ఎప్పటికపుడు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్ఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనలో వైకల్యం అడ్డుకాదు

### జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సంధ్యారాణి



ఆటలపోటీల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులను ప్రధానం చేస్తున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సంధ్యారాణి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 25 ప్రభాతవార్త :** వైకల్యం లక్ష్యసాధనలో అడ్డుకావద్దని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సంధ్యారాణి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్క రించుకుని దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఆటలపోటీలను నిర్వహించారు. ఇందులో జూని యర్ విభాగం (10 సంవత్సరాల నుండి 17 సంవత్సరాలు), సీనియర్ విభాగం (18 సంవత్సరాల నుండి 54 సంవత్సరాలు)లో దివ్యాంగులకు రన్నింగ్‌రేస్ 50మీటర్స్, 100 మీటర్స్, 200మీటర్స్, షాట్‌పుట్, చెస్, క్యారమ్స్, వీల్ చైర్, ట్రై సైకిల్ రేస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 500 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ...వైకల్యం లక్ష్యసాధనలో అడ్డుకావద్దన్నారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో, పట్టుదలతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను చేరుకో వాలని ఆమె సూచించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సరూర్‌నగర్ కార్పొరేటర్ వాణిదేవి, జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, సిడిపివో, ఐసిడిఎస్ స్టాఫ్, డిసెబుల్డ్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ, సఖి, స్వచ్ఛంద సంస్థలు డిడిఆర్సి ప్రతినిధి రమేష్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

### డిసెంబర్ 8 నుండి 16 వరకు ర్యాలీ

### ఆర్మీలో చేరాలనుకునే యువతకు శుభవార్త

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 25 ప్రభాతవార్త :** ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయాలనుకునే యువతకు తెలంగాణలో అగ్ని వీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు వేదిక ఖరారయ్యాయి. డిసెంబర్ 8 నుండి 16 వరకు హైదరాబాద్, గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ర్యాలీలు నిర్వహించబడుతుందని రిక్రూట్‌మెంట్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 33 జిల్లాల నుంచి అభ్యర్థులు ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. జనరల్ డ్యూటీ, టెక్నికల్ , క్లర్క్, స్టోర్ కీపర్ విభాగాల్లో 10వ తరగతి ఉత్తీర్ణత, 8వ తరగతి ఉత్తీర్ణత అనే విభాగాల్లో ర్యాలీ నిర్వహించచున్నట్లు వివరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేంద్ర పాలిత ప్రాంతం, పుదుచ్చేరి నుండి మహిళా మిలిటరీ పోలీస్(డబ్ల్యూఎంపి) పోస్టుల కోసం అభ్యర్థులు అన్ని పత్రాలను ర్యాలీ స్థలానికి తీసుకురావాలని తెలిపారు. నియామక ప్రక్రియ పూర్తి పారదర్శ కంగా ఉంటుందని స్పష్టం చేశారు. అయితే.. డబ్బులు ఇస్తే రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ఉత్తీర్ణత సాధిస్తామని ఎవరైనా చెప్పినా నమ్మవద్దని అధికారులు యువతకు సూచించారు. మోసపూరిత హామీల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఉత్తీర్ణత లేదా నమోదు చేసుకోవడానికి సహా యం చేస్తామని హామి ఇచ్చే ట్వీట్లు లేదా స్కామర్ల పట్ల జాగ్రత్తగా ఉండా లని అభ్యర్థులను హెచ్చరించింది. అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే రిక్రూట్‌మెంట్ కార్యాలయం ఫోన్ నంబర్లను 040 27740059, 27740205లను సంప్రదించాలని సూచించారు.

## డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్



డేటా ఎంట్రీ విషయమై మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన

**వికారాబాద్,నవంబర్ 25, ప్రభాతవార్త:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాటా ఎంట్రీకి సంబంధించి ఆపరేటర్లను అధికంగా నియమించుకొని డాటా ఎంట్రీని వేగవంతం చేయాలని ఆయన సూచిం చారు. డాటా ఎంట్రీ గాను అదనంగా కలెక్టరేట్ నుండి కంప్యూటర్లను పొందాలని కలెక్టర్ తెలిపారు. డాటా ఎంట్రీ ప్రక్రియ ఒకే గదిలో నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కు కలెక్టర్ సూచించారు. అనం తరం వికారాబాద్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి డార్మె టరీ, వంటగది, భోజన శాలలో విద్యార్థినిలకు వడ్డించే భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.

## పాంబండ లో సామూహిక లక్ష బిల్వార్చన

**కుల్కచర్ల, నవంబర్ 25, ప్రభాతవార్త :** కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకుని పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించామని ఆలయ కార్య నిర్వహణ అధికారి జి.సుధాకర్ తెలిపారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెలికిచెర్ల పాంబండ దేవస్థానం లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమవారం దేవస్థానం అంత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది అని భక్తిశ్రద్ధలతో భక్తులు పూజ కార్యక్రమాలు నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు దశరథం, పాండుశర్మ దేవాలయ సిబ్బంది శ్రీ సాంబ సదాశివ సేవా సమితి బృందం భక్తులు పాల్గొన్నారు.



లక్షబిల్వార్చన పూజలు అందుకున్న శ్రీ రామలింగేశ్వర స్వామి

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి : ఎంసిపిఐ(యు)



కలెక్టర్ ప్రతీక్‌జైన్ కు వినతిపత్రం ఇస్తున్న ఎంసీపీఐ నాయకులు

వికారాబాద్ రూరల్,నవంబర్ 25, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను, జిల్లాలోని సమస్యలను పరిష్కరించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఎంసీపీఐ నాయకకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలతో పాటు అనేక వాగ్దానాలు చేసిందని, వాటిలో అమలు కాని వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వ వెంటనే అమలు చేసేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టవలసిందిగా వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారం టీలలో ఇంకా అమలు కాని హామీలలో మహిళలకు 2500 ప్రతి నెల ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వితంతులకు రూ 4000 పింఛ ు ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్నవారికి 15 లక్షల రూపాయలు తక్షణం అమలు చేసి వారి గృహ నిర్మాణానికి ఆదుకోవాలని. జిల్లాలో ధరణి సమస్యను పరిష్కరించాలని, పత్తి పంటకు గిట్టు బాటు ధర కల్పించాలని, రెండు లక్షల వరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా మిగిలి ఉన్న రైతు రుణమాఫీ ని వెంటనే చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి అర్హులైన ఇల్లు లేని నిరుపేదల ు గుర్తించి వారికి ఇళ్ల స్థలాల పంపిణీ చేయాలని పేర్కొన్నారు. జిల్లా పరిధిలో లగచర్ల పరిసర ప్రాంతాలలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పోలీస్ క్యాంపులను వెంటనే ఎత్తివేసి, ఆ ప్రాంత ప్రజలను, గిరిజ ులను భయభ్రాంతుల నుండి కాపాడాలని, వరి కోతల కోసం కోత మిషన్‌ను వెంటనే పంపించి వరి ధాన్యం సేకరణ కోసం ఐకెపి సెంట్రల్ ద్వారా వడ్లు కొనుగోలు చేయాలని ప్రభుత్వా న్ని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎంసిపిఐ(యు) వికారాబాద్ జిల్లా కమిటీ సభ్యులు వై.సంగమ్మ, పట్నం నర్సింహులు, ఎం.రుప్లా నాయక్, సి.హెచ్ అనం తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు ఫెసిలిటేషన్ గ్రాంట్స్ విడుదల : కలెక్టర్

**వికారాబాద్,నవంబర్ 25, ప్రభాతవార్త:** జిల్లాలోని 1007 పాఠశాలలకు ఫెసిలిటేషన్ గ్రాంట్స్ విడుదల అయినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి (1007) ప్రభుత్వ, స్థానిక సంస్థ, ఆదర్శ పాఠశాలల పారిశుధ్య కార్యక్ర మాల నిమిత్తమై తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం మూడు నెలలకు గాను రూ.1,68,93,000 నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిధులను పైన పేర్కొన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా పాఠశాలల్లోని పరిసర ప్రాంతాలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ కార్యక్రమాల ు పర్యవేక్షించాలిసిన బాధ్యత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పైన ఉంటుందని స్పష్టం చేశారు.

## కనుల పండువగా సాగిన అయ్యప్ప స్వామి పడిపూజ



హైదర్షాకోట్‌లో కనుల పండువగా జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ దృశ్యం

**నార్సింగి, నవంబర్ 25 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో సంతోష్ కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి మహాపడి పూజ కన్నుల పండువగా సాగింది. అయ్యప్ప పడిని రకరకాల పూలు, పళ్లతో అందంగా అలంకరించి మూడు గంటల పాటు అయ్యప్ప నామామృతాన్ని గానం చేస్తూ అయ్యప్ప స్వాములు, భక్తులు సంతోషానందాలకు గురయ్యారు. మధుసూధన్ గురు స్వామి చేతులపై జరిగిన ఈ పడిపూజ ఆద్యాంతం స్వాములను భక్తిసాగరంలో ముంచెత్తింది. పెద్ద ఎత్తున స్వాములు, భక్తులు పాల్గొని కలియుగ దైవమైన హరిహర తనయుడు అయ్యప్ప స్వామి కరుణా,కటాక్షాలకు పాత్రులయ్యారు. ఈపూజలో కార్పోరేటర్లు రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, గురుస్వాములు గోపిగౌడ్, ఉయదగౌడ్, జతిన్,హార్తిక్, రాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌పాల్గొన్నారు.

## ముగిసిన సీనియర్ సిటిజన్స్ స్పోర్ట్స్ మీట్




క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

**తార్నాక, నవంబర్ 25 ప్రభాతవార్త:** తార్నాక ఫోరం ఫర్ సీనియర్ సిటిజన్స్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఫర్ స్పోర్ట్స్, గేమ్స్,నాగార్జునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆద్వర్యంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న జాతీయ స్థాయి సీనియర్ సిటిజన్స్ స్పోర్ట్స్ మీట్ సోమవారం ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రసిడెంట్ టి.వీరావు, కార్యదర్శి శేషసాయి, మనోహర్ రెడ్డి, జెలందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ్ ఐనాల, తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు డా.పి.మోహన్‌రావు, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలను పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో కృషి



శ్రీ వివేకానందనగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలంటూ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌కు వినతీపత్రం అందజేస్తున్న సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లు శ్రీనువాసరావు.

**యూసుఫ్‌గూడ, నవంబరు 25, ప్రభాతవార్త :** బస్తీల కాలనీలలో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు తమవంతు కృషిచేయడం జరుగుతుందని అల్లాపూర్ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లు శ్రీనువాసరావు పలు సమస్యలను పరిష్కరించాలంటూ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌కు వినతీపత్రం సమర్పించారు. కాలనీలో సిసిరోడ్లు, విద్యుత్ దీపాలు, కమ్యూనిటీ హాల్‌పై అదనపు గదులు నిర్మించాలని, నూతన ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ స్థంబాలు ఏర్పాటుచేయాలని కోరగా అందుకు స్పందించిన కార్పోరేటర్ తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటిని స్థానిక శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్ళి పూర్తి స్థాయిలో పరిష్కారం అయ్యేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

## అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం

**యూసుఫ్‌గూడ, నవంబర్ 25, ప్రభాతవార్త :** రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ ఫాతిమానగర్ ఫేజ్ 1 శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, శ్రీ భక్తాంజనేయ స్వామి, శ్రీ పార్వతి సమేత, శ్రీ ముక్తేశ్వర స్వామి, శ్రీ షిర్డిసాయిబాబా, నవగ్రహ దేవాలయాల సముదాయంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు దాతల సహకారంతో ఈ అన్నదానం కొనసాగుతుంది. సోమవారం వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు.

## పారిశుధ్యంపై కూడా దృష్టి పెట్టండి

**-టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**

**ముషీరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:** జీహెచ్‌ఎంసీ కేవలం టాక్స్‌లు వసూలు చేయటం పైనే కాకుండా పారిశుధ్యం పై కూడా దృష్టి పెట్టాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా సూచించారు. సోమవారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరం మొత్తం పారిశుధ్యం చేసేవాళ్లు కరువై ఎక్కడికి అక్కడ దుర్గంధంతో వీధులన్నీ కంపు కొడుతున్నాయని ఆరోపించారు. ఒకానొకప్పుడు అబిడ్స్‌లోని మోతీ మార్కెట్ వంటి అనేక మార్కెట్లు ప్రజలకు చవక ధరలకు వస్తువులను అందించేవని, అటువంటి మార్కెట్‌లు ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై, వర్తకులు షాపులు ఎత్తివేయటంతో ముష్టి వాళ్లకు ఆవాసంగా మారిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, మూతపడిపోయిన మున్సిపల్ మార్కెట్‌లను పునరుద్ధరించాలని, లేనిపక్షం ప్రజలకు అవగాహన కల్పించి, పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

### మైలార్‌దేవ్‌పల్లిలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

**మైలార్‌దేవ్‌పల్లి,నవంబరు 25 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 26వ తేదీన మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మైలార్‌దేవ్‌పల్లి, బృందావన్ కాలనీ ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. అద్బుల్లా కాలనీ, పల్లె చెరువు, బండ్లగూడ,ఐడిఎఎండి ఫీడర్, రెహ్మాత్ నగర్, జహంగీర్ ఫీడర్ల పరిధులలోని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని మైలార్‌దేవ్‌పల్లి విద్యుత్ సెక్షన్ అధికారులు తెలియజేశారు. దుర్గానగర్ ఫీడర్‌లో మంగళవారం ఉదయం 10 నుంచి 1 గంట వరకు,లక్ష్మీ గూడ పరిధిలో 2 నుంచి 3.30 గంటలు వరకు విద్యుత్ సరఫరా ఉండదని కాటేదన్ విద్యుత్ అధికారులు వెల్లడించారు.

**పాతబస్తీలో విద్యుత్ ఉండని ప్రాంతాలు**

పాతబస్తీలో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రంనాస్ పుర ఫీడర్ పరిధిలో,మధ్యాహ్నం 2 నుంచి 5 గంటలు వరకు సత్తర్ బాగ్ ఫీడర్ పరిధిలో,10 నుంచి 1 గంట వరకు మసారత్ ఫంక్షన్ హాల్ ఫీడర్ పరిధిలో,2 నుంచి 5 గంటలు వరకు బాయిస్ టౌన్,గౌసియా మసీదు,హాసన్ నగర్ ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు సిబిడి అధికారులు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల సింహగర్జన సభ

**సైఫాబాద్, నవంబరు 25 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, రాష్ట్రంలోని లక్షలాది మంది మాలల డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ పేరిట ఈ డిసెంబరు 1న సికింద్రాబాద్‌లోని పెరేడ్‌గ్రౌండ్‌లో 'మాలల సింహగర్జన సభ' నిర్వహిస్తున్నామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఛైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట సమితి ఆధ్వర్యంలో ఈ సింహగర్జన సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి, రిజర్వేషన్‌లను కాపాడుకోవడానికి దళితులంతా ఉద్యోగులు, విద్యార్థులు, యువజనులు, కార్మికులు, మహిళలు ముందకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2014 జూన్ మాసం నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాల వారిగా లబ్ధి పొందిన ఎస్సీ కులాలపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని, రాష్ట్రంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం ఎస్సీలకు 15 శాతం నుంచి 22 శాతానికి రిజర్వేషన్‌లు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమ ఫలాలు, దళిత బంధు లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వం కులాల వారిగా విడుదల చేయాలని, దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు కేంద్రం ఎందుకు ప్రారంభించలేదో కేంద్ర ప్రభుత్వం, బిజెపి సమాధానం చెప్పాలని, మాల, మాదిగ, ఉప కులాల జనాభాను లెక్కించి విడుదల చేయాలని, కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేకంగా నోటిఫికేషన్ విడుదల చేయాలని జి.చెన్నయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మంద రంజీత్‌కుమార్, చెరకు రాంచందర్, శివ, సింగపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జి.చెన్నయ్య

### వెన్నెల గద్దర్‌కు శుభాకాంక్షలు తెలిపిన గౌరి శంకర్, రవి



వెన్నెల గద్దర్‌కు అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు అల్లాడి గౌరి శంకర్,నందికంటి రవి తదితరులు

**కంటోన్మెంట్,నవంబర్ 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్‌గా డాక్టర్ వెన్నెల గద్దర్ సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌కు చెందిన కాంగ్రెస్ గ్రేటర్ ఉపాధ్యక్షులు అల్లాడి గౌరి శంకర్, నంది కంటి రవిలు వెన్నెల గద్దర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతల ఏ.బాబురావ్ ముదిరాజ్, కేక్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### మోండా డివిజన్ అభివృద్ధికి కృషి : కొంతం దీపిక



నాలా బజార్‌లో మరమ్మత్తులు చేయిస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

**అడ్డగుట్ట,నవంబర్ 25 ప్రభాతవార్త:** మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. సోమవారం డివిజన్ పరిధిలోని నాలా బజార్, శంకర్ వీధి ప్రాంతాల్లో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు, నాలాలు,డ్రైనేజీలను ఆమె పర్యవేక్షించారు. పాడైన షాబాద్ బండలు, మ్యాన్‌హోల్లను జీహెచ్‌ఎంసి సిబ్బందితో మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత కొంతం నరేశ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు తీర్పు బాధాకరం

**- ప్రభుత్వం తక్షణమే స్పందించాలి**

**ముషీరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:** జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన భూముల కేటాయింపులను రద్దు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వటం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవ పున్నయ్య పేర్కొన్నారు. సోమవారం వారు ఒక ప్రకటన చేస్తూ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చే విషయంలో సుప్రీం కోర్టు మానవీయ కోణంలో ఆలోచించి తీర్పు ఇవాల్సిందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో ప్రభుత్వ వైఫల్యం, నిర్లక్ష్యం, తప్పుడు విధానాల కారణంగానే జర్నలిస్టులు ఇటువంటి పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, నిపుణులను సంప్రదించి, భవిష్యత్తులో న్యాయపరమైన అడ్డంకులు రాకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

### ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న**




ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న

**చార్మినార్,నవంబరు 25 ప్రభాతవార్త :** ప్రజా వాణి కార్యక్రమాన్ని పాతనగరం ప్రజలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. పాతబస్తీ సర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ,కాలనీ వాసులు స్థానికంగా ఉన్న సమస్యలపై ఫిర్యాదులు చేస్తే,వాటిని పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎస్‌ఈ మహేశ్వర్‌రెడ్డి,డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,యుబిడి డిప్యూటీ డైరెక్టర్ అమీనా బీ,మలేరియా విభాగం సీనియర్ ఎంటమాలజిస్ట్ నామల శ్రీనివాస్,టౌన్ ప్లానింగ్ సిపి ఎంఎ మాజిద్,ఎలక్ట్రికల్ ఈఈ రామారావు,బిల్ కలెక్టర్ రాజేష్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అల్పహారం,అన్నదానం




సమావేశంలో మాట్లాడుతున్న బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణగురుస్వామి

**అఫ్జల్‌గంజ్,నవంబర్ 25ప్రభాతవార్త:** ప్రతి యేటా మాదిరిగానే కార్తీక మాసంలో ఉస్మాన్ గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ఆద్వర్యంలో నెలకుపైగా అయ్యప్పస్వాములకు ఉచితంగా అల్పాహారం, అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించడం జరుగుతుందని బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ గురుస్వామి,ప్రధానకార్యదర్శి మేడిశెట్టి రాకేష్,కోశాధికారి సి.ఏ.అనిల్‌నాయర్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు ఉస్మాన్ గంజ్‌లోనిబాస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాతం రాధాకృష్ణగురుస్వామి మాట్లాడుతూ గత16 సంవత్సరాలుగా అయ్యప్ప మాల దీక్ష ధరించిన అయ్యప్ప స్వాములకు 41 రోజుల పాటు అన్నదానం, అల్పాహారం అందచేస్తున్నామన్నారు. త్వరలో ఎగ్జిబిషన్ మైదానంలో కూడా భారీ ఎత్తున్న అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని సైతం నిర్వహిస్తామని రాధాకృష్ణ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ప్రతినిధులు కాటేపల్లి రాజు,నార్లజగదీష్, నర్సింగ్ రావు, విజేందర్‌రెడ్డి,వై.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నాం : డిసి



**అత్తాపూర్ నవంబరు25,ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజావాణికి ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన ఒక ఫిర్యాదును అందుకోవడం జరిగిందని ప్రజల సమస్యలు పరిష్కరించడం పై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సర్కిల్ ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఫలించిన డికె అరుణ పోరాటం

**-బిజెపి నాయకుడు బొక్క బాల్ రెడ్డి**



**అత్తాపూర్ నవంబరు25,ప్రభాతవార్త :** గత కొద్ది రోజులుగా లగచర్ల రైతుల పట్ల నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పోరాటం చేసిన మహబూబ్ నగర్ ఎంపీ,బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ ప్రభుత్వం మెడలు వంచి రైతులకి న్యాయం చేయడం సంతోషకరం అని బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి గారు తమ సొంత లాభం కోసం లగచర్ల లో రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా ఫార్మా సిటీ పేరుతో భూసేకరణ చేప్పట్టి,అక్కడ తీవ్ర భయోత్పాతం సృష్టించి,రైతులని జైలు కి కూడా పంపిందని గుర్తు చేశారు. ఇది తెలుసుకున్న పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ రైతులకి అండగా నిలబడి,సొంత పార్లమెంట్ సెగ్మెంట్ లో ఉన్న ఊరిలోకి వెళ్తుంటే పక్క జిల్లా సరిహద్దులో కాన్వాయ్ ఆపి,ఎటువంటి నేరం చేయకపోయినా 151 పేరుతో ముందస్తు అరెస్ట్ చేసిన బెదిరిపోకుండా నిలబడి కొట్లాడారు అని కొనియాడారు. రైతుల పక్షాన పోరాడిన అరుణమ్మ,బీజేపీ నాయకుల తొలి విజయం అని అన్నారు. వారు ఇచ్చిన స్పూర్తితో తెలంగాణ లో బీజేపీ కార్యకర్తలంతా ప్రజా సమస్యలపై పోరాడాలి అని కోరారు. ప్రభుత్వం అరుణమ్మ కోరినట్టుగా రైతులపై కేసు లు బేషరుతుగా ఉపసంహరించాలి బొక్క బాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు వాహనాలు నడిపేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రోడ్డు సేఫ్టీ గురించి అవగాహన కల్పిస్తున్న మేడ్చల్ ఆర్టీవో రవాణాశాఖ అధికారి త్రివేణి, ఇతర సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పేట్ బషీరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త

## నేటి ఇందిరా పార్కు మహాధర్నాకు తరలిరండి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్ యాదవ్**

**నార్సింగి, నవంబర్ 25 ప్రభాతవార్త :** కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర సర్కారు తీరుకు నిరసనగా నేడు హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ఏర్పాటు చేసిన మహా ధర్నాకు పెద్ద ఎత్తున కార్మిక సోదరులు తరలి వచ్చి విజయవంతం చేయాలనం సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజుల రుద్ర కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మణికొండ మున్సిపల్ పరిధిలోని కార్మికులందరికితో కలిసి ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రుద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ, కార్పోరేటర్లకు కొమ్ము కాస్తుందని ఆరోపించారు. ఇందుకు నిరసనగా 10.జాతీయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చాల ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తున్నామని వివరించారు. నేడు అన్ని మండల, జిల్లా కేంద్రాలలో నిరసనలు చేసేందుకు పిలుపునిచ్చాయని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పోరేషన్‌లో 65.వేల మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు విదులు నిర్వహిస్తున్నారని, వీరికి పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా దోపిడికి గురి చేస్తున్నారన్నారు. కార్మికులందరికి రూ.26.వేల జీతం ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, రూ.15లక్షల ఇన్సూరెన్స్ చేయించాలని, మరణిస్తే దహాసన సంస్కారాల కోసం రూ.30.వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దప్పు ప్రవీణ్ కుమార్, రాజు, చిట్టిబాబు, హంసమ్మ, సరళ, చంద్రకళ, రమలతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



మణికొండ మున్సిపల్ పరిధిలో ఇందిరా పార్కు ధర్నాకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు.

## పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్**

**హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త:** ఈశీతాకాల సమావేశాల్లోనే పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా రద్దుచేయాలని బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ అన్నారు. ఈమేరకు సోమవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటన ఎన్నికల ప్రచారంలో బిసిల ఓట్లేలక్ష్యంగా, నేను బిసినని ప్రచారం చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ, 2018లో పార్లమెంటు సాక్షిగా దేశ జనాభా గణనలో బిసి కులాల గణన చేపడుతామన్న హామీని విస్మరిచారని అన్నారు. కావున కేంద్రంలోని ఎన్డీఏ కూటమి పార్టీలు కులగణనపై ఒత్తిడి తేవాలన్నారు. అలాగే కేంద్రం బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. జనవరి నుండి ప్రారంభమయ్యే దేశ జనాభా గణనలో బిసి ల కులాల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగ నియమకాల్లో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని, బీసీ అట్రాసిటీ చట్టం ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించడానికి సంకల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగె మల్లేష్ యాదవ్, నిఖిల్, వెంకట్ రాములు,పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడతున్న కృష్ణయాదవ్ తదితరులు

## వాణిజ్య పన్నుల శాఖల్లో ప్రమోషన్లు లేనట్లేనా?

**గన్‌ఫౌండ్రి,నవంబర్ 25ప్రభాతవార్త:** వాణిజ్య పన్నుల శాఖ జీఎస్‌టి శాఖలో ప్రమోషన్ల లొల్లి కొనసాగుతుంది. కొన్ని నెలల క్రితం డిపిసి డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటి పలు విభాగాల అధికారులకు చట్టారీత్యా ప్రమోషన్లఇచ్చినా ఉన్నతాధికారులు అమలు చేయకపోవడంతో వారంతా గగ్గోలు పెడుతున్నారు. అంతేకాక పలు విభాగాలల్లో కొన్ని ఏళ్లుగా ప్రమోషన్లు లేక ఎదురు చూస్తున్న వందలాది మంది జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్‌అసిస్టెంట్లు ప్రమోషన్లు ఇవ్వకపోడంతో ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆటు పాటు అసిస్టెంట్ కమీషనర్, డిప్యూటి కమీషనర్లను జాయింట్ కమీషనర్లుగా,అడిషనల్ కమీషన్లుగా ప్రమోషన్లు ఇస్తూ డిపిసి ఆదేశాలు జారీచేసింది. కాని ప్రమోషన్లు పొందిన ఈ అధికారులంతా ఉన్నత పదవులకు వెళ్లడంలేదు. తమ కుర్చీలకు అంటుకుని ఇదే స్థానంలో విధులు నిర్వహిస్తున్నారు. డిపిసి నిబంధనలకు వ్యతిరేకంగా కొంత మంది అధికారులు ప్రమోషన్లు పొంది కూడా తమ, తమ స్థానాలను వదలకపోవడంతో సిటిఓలూ, సిటిఓలను,అసిస్టెంట్ కమీషనర్లుగా,అసిస్టెంట్ కమీషనర్లును డిప్యూటి కమీషనర్లుగా డిపిసి ప్రమోషన్లు ఇచ్చింది. వీరు మాత్రం తమ ప్రమోషన్లు పొంది చట్టప్రకారం విధులు నిర్వహిస్తున్నారు. దాదాపు 300మంది జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, రావాల్సి ఉండగా కేవలం 150మందికి మాత్రమే ఎలా పోస్టింగ్ ఎలా ఇస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం వెంటన తగిన చర్యలు తీసుకుని జూనియర్ అసిస్టెంట్లకు,సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నారు. వీరందరికి వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని,అంతేకాక కొంత మంది సీనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు ఇవ్వకుండా ఇన్‌చార్జ్ ఏసిటిఓలుగా ప్రమోషన్లు ఇస్తే జూనియర్,సీనియర్ అసిస్టెంట్లకు ఎంతో న్యాయం జరుగుతుంది పలువురుపేర్కొంటున్నారు.

### డైరీ టెక్నాలజీ కళాశాలకు రూ. 4 కోట్ల విరాళం



**అత్తాపూర్ నవంబరు25,ప్రభాతవార్త :** పీవీ నరసింహ రావు తెలంగాణా పశువైద్య విద్యాలయ పరిధిలోని కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధికి దొడ్ల డైరీ 4 కోట్ల విరాళాన్ని ప్రకటించింది. సోమవారం దొడ్ల డైరీ బోర్డు ఆమోద పత్రాన్ని సంస్థ సీఈఓ వి.కె రెడ్డి విశ్వవిద్యాలయ ఉపకులపతి మరియు పశు సంవర్ధక శాక ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సబ్యాసాచి ఘోష్, ఐఏఎస్‌లను కలిసి విరాళాన్ని అందించారు.. ఈ విరాళం ద్వారా కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల భవన మొదటి అంతస్తు నిర్మాణం, ఎన్ హెచ్ 44 నుండి కళాశాల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల నుండి బాలుర వసతి గృహం మరియు బాలికల వసతి గృహం వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల భవనానికి మరమ్మత్తులు మరియు రంగులు వెయ్యటం కళాశాల ప్రాంగణం లో సుందరీకరణ, మినీ డైరీ ప్లాంట్ ఏర్పాటు మరియు ఇతర అవసరమైన పరికారాలను ఏర్పాటు చేస్తామని సీఈఓ వి. కే రెడ్డి తెలిపారు. ఈ పనులకు సంబంధించిన వివరాలను తెప్పించుకొని కావలసిన విశ్వ విద్యాలయ ఆమోదాన్ని ఇవ్వవలసిందిగా ఉప కులపతి సబ్యాసాచి ఘోష్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్రను ఆదేశించారు ఈ సందర్భం గా విశ్వవిద్యాలయ ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, ఐఏఎస్, మాట్లాడుతూ కలశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన దొడ్ల డైరీ యాజమాన్యం ముఖ్యంగా చైర్మన్ సునీల్ రెడ్డి మరియు వీ.కే రెడ్డి లను అభినందిస్తూ, ధన్యవాదాలు తెలిపారు. ఈ వసతుల కల్పనతో రాబోయే కాలంలో కళాశాలలో ఎంటెక్ కోర్సు ను ప్రారంభించే అవకాశం ఉంటుందని మరియు విద్యా ప్రమాణాలు మెరుగుపడి విద్యార్థుల నైపుణ్యము కూడా పెరుగుతుందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్ర తెలిపారు.

### నిందితునికి మూడేళ్ళ జైలు శిక్ష విధించిన కోర్టు

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించి వెంటపడి అసభ్యకర ప్రవర్తనతో లైంగిక దాడికి యత్నించిన ఓ కామాంధునికి కోర్టు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధికి సంబంధించిన ఈ పోక్సో కేసు, తీర్పు వివరాలను ఇన్స్‌పెక్టర్ సుధాకర్ వెల్లడించారు. బాలాపూర్ సమీపంలోని ఉస్మాన్‌నగర్‌కు చెందిన మహ్మద్ జియాన్ అలియాస్ ఒమర్ (23) వృత్తిరీత్యా డ్రైవర్. అయితే 2020వ సంవత్సరంలో బాలాపూర్ పిఎస్ పరిధిలోని ప్రాంతంలో నివసిస్తున్న ఓ మైనర్ బాలికపై కన్నేసిన జియాన్ కామంతో వెంటపడి ప్రేమిస్తున్నానంటూ లైంగిక దాడికి ప్రయత్నించాడు. దీంతో ఫిర్యాదు అందడంతో అప్పట్లో నిందితునిపై పోక్సో చట్టం కింద పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు జరిపారు. కోర్టుకు చేరిన ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో పోక్సో కేసు పూర్వాపరాలు విచారించిన ఎల్‌బినగర్‌లోని రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి ముద్దాయి అయిన జియాన్‌ను దోషిగా నిర్ధారించారు. ఈ మేరకు నిందితు నికి మూడేళ్ళ కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరి మానా విధిస్తూ తీరు ప్నిచ్చారు. అదే విధంగా బాధితురాలికి నష్టపరిహారం కింద రూ.10 వేలు అందించబడిందని ఇన్స్‌పెక్టర్ సుధాకర్ తెలిపారు.

### కాలేజీ ప్రిన్సిపాల్ మందలించడంతో విద్యార్థిని అదృశ్యం

**-చాకచక్యంగా వెతికి పట్టుకున్న పోలీసులు**

**తార్నాక, నవంబర్ 25 ప్రభాతవార్త:** కాలేజ్ ప్రిన్సిపల్ మందలించడంతో తీవ్ర మన స్థాపానికి గురైన ఓ విద్యార్థిని కళాశాల నుంచి వెళ్లిపోయిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తార్నాకలో జరిగింది. పోలీసులు, బాదితుల ప్రకారం. మౌలాలీ ఎస్పీనగర్‌కు చెందిన శ్రీవైష్ణవి తార్నాకలోని డేవిడ్ మోమోరియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ సీఈసీ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. ఆమె మధ్నాహ్నం భోజన విరామ సమయంలో క్యాంటిన్‌లో కూర్చొని ఇతర స్నేహితులతో మాట్లాడుతుండగా ప్రిన్సిపల్ ఆమెపై మండిపడింది. దీంతో ఈమె తీవ్ర మనస్థాపానికి గురై ఎవరికి చెప్పకుండా కాలేజ్ నుంచి బయటకు వెళ్లిపోయింది. సాయంత్రం మూడు గంటల తరువాత తన తండ్రికి ఫోన్ చేసి ఏడ్చుకుంటూ సారీ డాడి అంటూ ఫోన్ పెట్టేసింది. దీంతో ఆందోళనకు గురైన వారి తల్లితండ్రులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కాలేజ్‌కు చేరుకొని కాలేజ్ ప్రిన్సిపల్‌పై మండిపడ్డారు. కాలేజ్ సమయాల్లో పాపను ఎలా బయటకు వెళ్లనిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా వారి కుటంభసభ్యులు, వారి స్నేహితులు చేరుకున్నారు. కాగా ఓ.యూ పోలీసులు చాకచక్యంగా రాత్రి ఆమెను పట్టుకొని వారి కుటుంభ సభ్యులకు అప్పగించారు.

## శ్రీ సత్యదేవుడి ఆలయంలో అయ్యప్పస్వాముల వివాదం..!

**-ట్రస్టీ చైర్మన్, అయ్యప్పస్వాముల పరస్పరం ఫిర్యాదులు**

**ఉప్పల్, నవంబరు 25 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆల యంలో ఆలయ ట్రస్టీ చైర్మన్‌కు, అయ్యప్పస్వాములకు మధ్య జరిగిన వివాదం పోలీస్‌స్టేషన్‌కు చేరింది. వివ రాలు ఇలా ఉన్నాయి. రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంలో గత 20 రోజుల క్రితం అదే ప్రాంతానికి చెందిన పలువురు అ య్యప్ప స్వాములు ఆలయంలో విడిది చేశారు. ఆల యంలోని ఒక గదిలో ఉంటూ పూజలు చేసుకుంటున్నారు. ఇదే క్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ నరసింహారెడ్డికి, ఆలయంలో ఉంటున్న అయ్యప్పస్వాములకు గుడికి డబ్బులు కట్టే విషయంలో కొద్ది రోజుల నుంచి వివాదం జరుగుతోంది. ప్రతి ఏటా గుడిలో ఉండే అయ్యప్పస్వాములు దేవాదాయశాఖ అధికారుల నుంచి అనుమతి తీసుకుని రూ.50వేలు చెల్లించే వారని ట్రస్టీ చైర్మన్ పేర్కొంటున్నారు. ఆలయం నుంచి తగు రసీదు కూడా ఇచ్చామని తెలిపారు. అయితే ఈ ఏడాది ఆల యంలో దేవాదాయశాఖ నుంచి ఎటువంటి అనుమతి లేకుండా ఆలయంలో వంద మంది వరకు ఉంటున్నా రని, దీనిని ప్రశ్నించిన తనపై బెదిరింపులకు పాల్పడు తున్నారని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం సాయంత్రం బోరు నీరు వృధాగా పోతుందని మోటర్ ఆపేందుకు గుడి వద్దకు రాగా తనను నిర్బంధించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా అయ్యప్పస్వాములు స్పందిస్తూ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి స్వాములపై దౌర్జన్యానికి పాల్పడుతు న్నారని, ఆదివారం తాగి వచ్చి ఆలయం వద్ద చైర్మన్ తమను దూషిస్తూ గొడవ చేశారని అయ్యప్పస్వాములు పేర్కొంటున్నారు. దీనిపై తాము పోలీసుకు ఫిర్యాదు చేసినట్లు అయ్యప్పస్వామి సత్యనారాయణ తెలిపారు. అయ్యప్పస్వాములపై వేధింపులకు పాల్పడడమే కాకుం డా భక్తులకు బెదిరిస్తున్నారని తెలిపారు. చైర్మన్ పదవి గడువు కూడా ముగిసిందని వారు ఆరోపించారు. దీనిపై త్వరలోనే దేవాదాయశాఖ అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇరు వర్గాల ఫిర్యాదులు తీసుకుని ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సెంట్రింగ్ డబ్బాల దొంగలు అరెస్ట్



## ఎమ్మెల్యేను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ యాటగీత

**తలకొండపల్లి, నవంబరు 25 (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమన్ గల్ మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన పాలక వర్గం, చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్, ఆధ్వర్యంలో వైస్ చైర్మన్, గూడూరు భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు సోమవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే గారి స్వగృహంలో కలిసి నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పుల బుకే అందించడం జరిగింది.

## తహసిల్దార్ భవన నిర్మాణానికి సన్నాహాలు

### తహసిల్దారతో చర్చించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ తాహసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్

**నందిగామ నవంబర్ 25 ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రంలో అద్దె భవనంలో నడుపుతున్న తాహసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు. నందిగామలో తాహసిల్దార్ కార్యాలయ భవనం నిర్మాణం కోసం స్థల పరిశీలన విషయమై, పవనం రూపకల్పనపై కాసేపు చర్చించారు. త్వరలో స్థానిక నాయకులతో కలిసి స్థల పరిశీలన చేసి భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. నందిగామలో ఎక్స్ప్రెస్ బస్సులు ఆపాలని స్థానిక నాయకుడు బి లింగం గౌడ్ ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే షాద్నగర్ డిపో మేనేజర్తో మాట్లాడి బస్సులు ఆపేలా చర్యలు తీసుకుంటామని, స్థల సేకరణ చేస్తే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, మాజీ ఎంపిటిసి దేపల్లె కుమార స్వామిగౌడ్, జిల్లెల్ల బాల్ రెడ్డి, లింగం, ఎర్రగారి రమేష్, పిట్టల రాములు, మహేష్, తడకల జంగయ్య, నరేష్ తదితరులున్నారు.

## పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**నందిగామ నవంబర్ 25 ప్రభాత వార్త** నందిగామ మండలం చేగూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత మంచన్ పల్లి అంజన్ గౌడ్ నూతన గృహప్రవేశ పూజల్లో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు యాదవ్, మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గురురాజారావు, పసుల బుచ్చయ్య, ఎలికట్ట కృష్ణ, బుయ్యని వీరేందర్ గౌడ్, చిందం నరసింహులు, కావలి కృష్ణ, నీరటి రవీందర్,ఎం శ్రీను గౌడ్,ఎం రాజుగౌడ్,గుండాల వేణు, మంకాల శ్రీశైలం, సాలయ్య, బుగ్గ శ్రవణ్, నరేందర్, రాజశేఖర్, సాములయ్య, అశోక్, శేఖర్ గుప్తా, నరేష్, వెంకట్ చారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన కల్వకుంట్ల కవిత

**నందిగామ నవంబర్ 25 ప్రభాతవార్త** గత నెలలోశంషాబాద్ క్లాసిక్ కన్వెన్షన్త్రీలో నందిగామ మండల కేంద్రానికి చెందిన తాండ్ర గోపాల్ రెడ్డిఅర్చన దంపతుల కూతురు ఆశ్రిత వివాహం క్రాంతి కిరణ్ రెడ్డితో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి హాజరు కాలేక పోయినా తెలంగాణ మాజీ సీఎం కెసిఆర్ తనయురాలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఉన్న తన ఇంటికి మర్యాదపూర్వకంగా నూతన వధూవరులను ఆహ్వానించి సంప్రదాయబద్ధంగా ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో తాండ్ర గోపాల్ రెడ్డి,అర్చన దంపతులు ఉన్నారు.



దంపతులను ఆశీర్వదిస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**కేశంపేట నవంబర్ 25 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని కోనాయ పల్లి గ్రామానికి చెందిన చుక్క వెంకటేష్ ఆదివా రం ఆకస్మికంగా మృతి చెందాడు. గ్రామానికి చెందిన బిజెపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి మృతుడు వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వెంకటేష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోప్పరి నర్సింహ, కరెడ్ల నరేందర్ రెడ్డి, కుమ్మరి మహేష్,రంగు అంజయ్య, సోప్పరి వెంకటేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కేశంపేట నవంబర్ 25 ప్రభాతవార్త** మండల కేంద్రానికి చెందిన సిరిగిరి జంబులమ్మ సోమవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు . గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న తాజా మాజీ జడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి, కేశంపేట మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్లు . మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి తమ వంతు సహాయంగా జడ్పీటీసీ విశాలశ్రావన్ రెడ్డి 5000 వేలు , సీనియర్ జర్నలిస్ట్ గుండ్రాతి రమణ గౌడ్ 5000 వేల రూపాయలు, తలసాని పవన్ కుమార్ రెడ్డి 3000 వేలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మంచే కృష్ణయ్య, గంజాయి దశరథ్, మారం వెంకటయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## శివారెడ్డిగూడలో కార్తీక దీపారాధన

**ఘట్కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఘట్కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో సోమవారం రాత్రి కార్తీకదీ పారాధన చేశారు. శ్రీదండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయ- మల్లికా ర్జున స్వామి దేవాలయ ఆవరణలోని ధ్వజస్తంభం వద్ద భక్తులు దీపాలు వెలిగించారు. కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా ఆలయంలో స్వామిని దర్శించుకొని ఓం నమశివాయ అంటూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో చైర్మన్ కొంతం రాంరెడ్డి ఆధ్వర్యంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి శివారాధన నిర్వహించారు.



### 43 టన్నుల సెంట్రింగ్ డబ్బాలు రికవరీ
### చాకచక్యంగా కేసును ఛేదించిన చేవెళ్ల పోలీసులు
### అభినందించిన ఏసిపి కిషన్

**చేవెళ్ళ, నవంబర్ 25, ప్రభాతవార్త** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సెంట్రింగ్ డబ్బాలు దొంగిలించి తప్పించుకుని తిరుగుతున్న సెంట్రింగ్ డబ్బాల దొంగలను సోమవారం చేవెళ్ల పోలీసులు అరెస్ట్ చేశారు.చేవెళ్ల పోలీస్ స్టేషన్లో విలేకరుల సమాశంలో కెసుకు సంబందించిన వివరాలను చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ భూపాల్ వెల్లడించారు. హైదారబాద్లోని ముషిరాబాద్ పరిధిలోని గల్జన్నగర్, గోలక్పూర్కు చేందిన మోసీన్ అహ్మద్ స్క్రాప్ బిజినెస్ చేస్తూ జీవనం సాగిస్తుంటారని తెలిపారు.అత్యాశతో అక్రమ మార్గంలో డబ్బులను సంపాదించాలన్న ఉద్దేశంతో గత ఎడు నెలల నుండి ఉత్తర ప్రదేశ్కు చేందిన 20 మంది రోజువారి కూలీలుగా నియమించుకుని నూతనంగా ఇండ్లు కడుతున్న బిల్డింగ్ వద్దకు వెళ్లి పట్టపగలు రెక్కినిర్వహించుకుని రాత్రి వెళల్లో టాటా ఎసి వాహనంను ఏర్పాటు చేసుకుని సెంట్రింగ్ డబ్బాలను, ఇనుప రాడ్లను దొంగతనం చేస్తున్నారన్నారు. గత ఎడు నెలలుగా చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల పోలీస్ స్టేషన్లో 6 కెసులు, మొయినాబాద్ పోలీస్ స్టేషన్లో 3 కెసులు, శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 1, మోకీల పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కెసు మొత్తం 11 కెసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఈ నెల 10వ తేదిన నూతనంగా నిర్మిస్తున్న భవనాలకు దూరంలో రాత్రి వెళలో చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ భూపాల్ ప్రత్యేంగా పోలీసులను సివిల్ డ్రస్లో ఏర్పాటు చేశారు. ఇలా ప్రతి నిత్యం రాత్రి వెళ్లల్లో పోలీసులు నూతనంగా నిర్మిస్తున్న భవనాల వద్ద రాత్రి వెళల్లో చల్లని చలికి పోలీసులు నిఘాను ఏర్పాటు చేశారు. ఇలా పోలీసులు ఏర్పాటును పసిగట్టని మోసిన్ అహ్మద్ తన 20 మంది గ్యాంగ్ దొంగతనం చేస్తుండగా పోలీసులు తమ బృందంతో రెడ్హ్యాండ్గా పట్టుకున్నారు. పోలీసులు ఒక్కసారిగా చుట్టు ముట్టడంతో 20 మంది దొంగల బృందం పోలీసులపై దాడి చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దొంగలను పట్టుకున్నారు. దొంగతనంకు పాల్పడుతున్న 8 మంది మోసీన్ అహ్మద్, మహ్మద్ రహీం, మహ్మద్ అర్బజ్,మహ్మద్ అయాజ్,గూషవ్ అలీ, ఖలీంఉద్దీన్, అన్సర్ అలీ, మహ్మద్ షకీల్ దొంగలను అరెస్ట్ చేసిన విచారణ చేశామని తెలిపారు. మిగిత పది మంది దొంగలు అల్తాప్ హుస్సేన్, ఇమ్రాన్,ఆఖీల్ బాజ్పె,బజెలా ఆలీ, అజీద్ ఆలీ, అర్వాజ్, రిజ్వాన్,బాసిం ఖాన్,నన్నె,ఖలీద్లు పరారీలో ఉన్నారని తెలిపారు. దొంగతనం చేసిన 43 టన్నుల సెంట్రింగ్ డబ్బాలను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. సుమారు 25 లక్షల రూపాయలు విలువగల సెంట్రింగ్ డబ్బాలను స్వాదినం చేసుకుని ఏడుగురు దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించామని తెలిపారు.దొంగతనం కెసును చాకచక్యంగా దొంగలను పట్టుకుని డబ్బాలను రికవరి చేసినందుకు డిసిఐ రమేష్నాయుడు, ఎస్ఐలు శ్రీకాంత్రెడ్డి,సంతోష్రెడ్డి, కానిస్టెబుల్లు శివ,హోంగార్డు నాగమల్లీశ్వర్రెడ్డిలను చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ భూపాల్ ప్రత్యేంకంగా అభినందించారు. చేవెళ్ల పోలీసులు తమ ప్రాణాలను సైతం లేక్క చేయకుండా దొంగళను పట్టుకున్నందుకు చేవెళ్ల ఎసిపి కిషన్ అభినందించారు. కష్టపడ్డ పోలీసులకు రివార్డులను కూడ అందజేస్తామని చేవెళ్ల ఎసిపి కిషన్ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న చేవెళ్ల సర్కిల్ ఇన్పెక్టర్ శ్రీధర్ భూపాల్



గుమ్మడి వెన్నల ప్రమాణస్వీకారం అనంతరం అభినందనలు తెలిపిన ఎంఆర్పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎస్.వై.అశోక్

## గద్దర్ కూతురు వెన్నలకు ప్రభుత్వ గుర్తింపు

### రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్గా నియామకం

**శామీర్పేట, నవంబరు 25, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాయుద్ధనౌక స్వర్గీయ గద్దర్ కూతురు గుమ్మడి వెన్నలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్గా నియమించటంతో ఆమె ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జాతీయ కళాకారుల అధ్యక్షులు ఎస్.వై.అశోక్ పాల్గొని ఆమెను కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. సోమవారం శామీర్పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ నుంచి ఎంఆర్పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎస్.వై.అశోక్ తన కళాకారుల బృందంతో కలిసి నగరంలోని జూబ్లిహిల్స్లోని తెలంగాణ సాంస్కృతిక సారధి కార్యాలయంలో చైర్మన్గా వెన్నల ప్రమాణస్వీకారం చేసి బాద్యతలు చేపట్టటంతో మర్యాదపూర్వకంగ కలిసి సన్మానించారు. ఎస్.వై.అశోక్తో పాటు పలువురు కాళాకారుల బృందం వారు కూడ హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగ ఎంఆర్పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎస్.వై.అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాయుద్ధనౌక స్వర్గీయ గద్దర్ కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వటం హర్షించదగ్గ విషయమన్నారు. ఆటపాటలతో తెలంగాణ తొలి,మలి ఉద్యమంలో ప్రజాయుద్ధనౌక స్వర్గీయ గద్దర్ చేసిన సేవలను త్యాగాలను గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గద్దర్ కూతురు వెన్నలకు రాష్ట్ర సాంస్కతిక సారధిగ చైర్మన్గా నియమించటం కళాకారులకు ప్రాధాన్యతను గుర్తింపును ఇచ్చినందుకు వెన్నలక్కకు చైర్మన్గా అవకాశం కల్పించటం అభినందనీయమని అన్నారు. చైర్మన్గా నియమితులై బాధ్యతలు చేపట్టిన వెన్నెల నాయకత్వంలో కళాకారులకు సాంస్కృతిక కళారంగానికి తగిన ప్రాదాన్యత దక్కుతుందని న్యాయం జరుగుతుందని ఎస్.వై.అశోక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు కళాకారుల బృందాల వారు పాల్గొని ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి

**కేశంపేట నవంబర్ 25 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని అన్నారు.ఇప్పటివరకు మండలంలో మొత్తం ఇప్పటివరకు 13572 కుటుంబాలకు సర్వే నిర్వహించామని మండలంలో 97 సర్వే పూర్తయిందని ఇంకా 3 శాతం పూర్తి చేస్తే 100 పూర్తవుతుందని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్క కుటుంబాన్ని కూడా వదలకుండా సర్వే చేయాలని సర్వే నిర్వహించేందుకు రెండు రోజులే మిగిలి ఉందని ప్రతి ఒక్కరు దీనికి సహకరించాలని సర్వే చేయించుకోవాలి ఇళ్లకు తాళం వేసి వేరే ఊరికి వెళ్లి సర్వే చేయించుకోవాలని ఆయన అన్నారు. సర్వేలో చేయించుకోవడంలో మీకు ఎలాంటి సందేహాలు ఉన్న మండల స్టాటిస్టికల్ అధికారి 91603 89309. మండల పంచాయతీ అధికారి 8125209849 నంబర్లకు సంప్రదించి సర్వేను కచ్చితంగా చేయించుకోవాలని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు.

## శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన గ్రామస్తులు



**కేశంపేట నవంబర్ 25 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గల ఆంజనేయస్వామి గుడి ఆవరణలో శివాలయం, గణపతి,నవగ్రహాలు, నాగుల గుడులు,గుడి వస్తువులు భద్రపరచు గది నిర్మించుటకు సోమవారం గ్రామస్తులు భూమి పూజ చేశారు.శివాలయాన్ని పసులాది ఉమాపతి రెడ్డి,నవగ్రహాలను బాణాల శ్యాం కుమార్,స్టోర్ రూంను యంసాని నరసింహులు గుప్త, గణపతి గుడి,నాగుల గుడులను గ్రామస్తులు అందరు కలిసి నిర్మిస్తున్నట్లు వారు వివరించారు. ఈకార్య క్రమంలో పల్లె బాలేశ్వర్,పసలాది జగన్మోహన్ రెడ్డి,బాణాల శ్యాం కుమార్,సూరం శ్రీనివాస్,గౌతపురం కృష్ణయ్య గౌడ్,పసుల లింగం, సూరం శేఖర్,మల్లేష్ గౌడ్,కుమ్మరి కరుణాకర్, కుమ్మరి యాదయ్య,పల్లె యాదయ్య,పరిగి అంజయ్య,వట్టేల నరసింహ,పెబ్బే రాము గ్రామస్తులు పాల్గొన్నారు.

### బాదంపప్పులను క్రమం తప్పకుండా తీసుకోవాలి

బాదం పప్పులను క్రమం తప్పకుండా తినడంవల్ల కండరాల పనితీరు మెరుగుపడటం నొప్పి కండరాలు దెబ్బతినడం తగ్గి వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయ పడుతుందని ఒక కొత్త అధ్యయనం కను గొంది. శాన్డియాగో స్టేట్ స్టేట్ యూనివర్శిటీలో వ్యాయామం, పోషకాహార శాస్త్రాల ప్రొఫెసర్ అయిన డాక్టర్ మార్క్ కెర్న్ పిహెచ్డి ఆర్డి సిఎస్ఎస్డి మాట్లాడుతూ ఫిట్నెస్ రికవరీ మద్దతు ఇవ్వడంలో బాదం పోషించే పాత్రపై తమ అధ్యయనం మరింత పరిజ్ఞానం అందిస్తుందన్నారు.



మిడ్డేమిల్స్ తయారు కేంద్రాన్ని తనిఖీ చేసిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న డిఇఓ,పలువురు అధికారులు

## మిడ్డే మిల్స్ తయారీ కేంద్రం తనిఖీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 25, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని ఉప్పల్లో మన్నా ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న మిడ్డేమిల్స్ తయారు కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శించి తనిఖీ చేశారు. సోమవారం మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని ఉప్పల్లోని ఆ మిడ్డేమిల్స్ తయారు కేంద్రాన్ని ఆయన సందర్శించి తనిఖీలు చేశారు. ఈ కేంద్రం ద్వార అందుతున్న మిడ్డేమిల్స్ తయారు గురించి ఆరా తీశారు. కేంద్రంలోని అన్ని గదులను పరిసరాలను ఆయన పరిశీలించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మన్నా ట్రస్ట్ ద్వారా రోజుకు సుమారు 80వేల మంది విద్యార్థులకు మిడ్డేమిల్స్ వండి ప్యాక్ చేసి అందిస్తున్నారు. భోజనం వంటచేసే విభాగాన్ని, స్టోరేజ్ రూమ్లను, గోదాములను ఆయన తనిఖీ చేశారు. రోజుకు ఎంత మంది విద్యార్థులకు అందజేస్తున్నారని ఎప్పటి నుంచి వంట మొదలు పెడతారని కేంద్రం నిర్వాహకులు రమణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పౌష్టికరమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. వంట సామాగ్రిని ఎవరు సప్లయి చేస్తారని, నాణ్యమైన సామాగ్రిని వాడాలని ఎంక్వయిరీ డేట్ చెక్ చేయాలన్నారు. వంట సామాగ్రి తడి లేకుండ జాగ్రత్తగా భద్రపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహసీల్దార్ వాణి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించాలి



వసతిగృహంలో వస్తువులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి

**ఘట్కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:** సంక్షేమ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి హస్టళ్ల వార్డెన్లను ఆదేశించారు. ఘట్కేసర్ మండలంలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహం, ఎస్సీ కళాశాల బాలుర వసతిగృహం, ఎస్సీ బాలుర వసతిగృహం, ఎస్సీ కళాశాల బాలికల వసతిగృహం, ప్రభుత్వ బీసీ కళాశాల, ప్రభుత్వ గిరిజన బాలికల పోస్ట్మెట్రిక్ వసతిగృహాలను సోమవారం అదనపు కలెక్టర్ విజయేం దర్రెడ్డి తనిఖీ చేశారు. ఈసందర్భంగా వసతిగృహాలలో వంటశాలలు, సామాన్ల నిల్వ గదులు, బియ్యం, బోజనం, బోజనానికి వినియోగించే వస్తువులు, సామాగ్రిని పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రంగా ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల వార్డెన్లు శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఏసీ వెంట జిల్లా ఎస్ అభివృద్ధి శాఖాధికారి వినోద్కుమార్, ఘట్కేసర్ తహశీల్దార్ రజిని ఉన్నారు.

## టిటిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ఘట్కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి ఐదు లక్షల రుపాయల ప్రమాదభీమా సౌకర్యం కల్పిస్తారని మండల టిడిపి మాజీ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ ఎదులాబాద్, ఘణాపూర్, మర్రిపల్లిగూడలో సోమవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అడహక్ కమిటీ సభ్యులు వేముల సంజీవగౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేశారు. ఈసందర్భంగా టిడిపి కల్పిస్తున్న విషయాలపై తెలియజేసి పలువురికి టిడిపిలో సభ్యత్వం ఇచ్చారు. టిడిపిలో సభ్యత్వం పొందిన కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాదభీమా కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకట్రాంరెడ్డి, సూర్యనారాయణరావు, మద్ది రాముగౌడ్, యాదయ్య, సత్యయ్య, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జునస్వామికి ఘనంగా లక్షబిల్వార్చన

**ఘట్కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఘట్కేసర్ మున్సిపల్ ఎదులాబాద్లోని శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామికి లక్షబిల్వార్చన ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం 4వ సోమవారం సందర్భంగా ఆలయంలో భక్తులు స్వామికి అర్చన, అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు శ్యాంకుమార్, మహేశ్కుమార్ల ఋద్వర్యంలో స్వామికి మారేడు పత్రితో లక్షబిల్వార్చన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, శివకుమార్, భక్తులు ఓంప్రకాశ్, సంతోష్కుమార్రాజు, కొంశెట్టి శ్రావణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లా డుతున్న ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌదరి

## ఉచిత కంటి పరీక్ష శిబిరం పేదలకు వరం

### ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌదరి

**ఆమనగల్లు, నవంబర్ 25 ప్రభాతవార్త:** పట్టణంలో వారం రోజులుగా ఐక్యత ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షా శిబిరం పేదలకు ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌదరి అన్నారు. కంటి పరీక్ష శిబిరం పేదలకు ఆర్థిక లోటును తీరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ లో నవంబర్ 19 నుండి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శిబిరంపై ప్రశంసల వర్షం కురిపించారు. కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మల్లేష్ నాయక్,కొండల్ రెడ్డి,అభినవ్ రెడ్డి,కొండల్ యాదవ్,రమేష్ నాయక్,మల్లయ్య,శేఖర్,యాదయ్య,శ్రీపతి, శ్రీను,మహేష్,కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రలో అయ్యప్ప భక్తులు



శబరిమల పాదయాత్రలో అయ్యప్ప స్వామి భక్తులు

**కొత్తూర్, నవంబర్ 25, ప్రభాతవార్త :** శబరిమల పాదయాత్రలో విజయవంతంగా ముందుకు సాగుతున్న అయ్యప్ప భక్తులు. కొత్తూర్ నుంచి శబరిమలకు పాదయాత్రగా బయలుదేరిన అయ్యప్ప స్వాములు. శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి ఆశీస్సులతో రెండు రాష్ట్రాలు దాటి కేరళ రాష్ట్రంలోకి అడుగుపెట్టారు. ఈసందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులు ఆనందంతో మాట్లాడుతూ.... శ్రీ సతీష్నాయర్ గురుస్వామి మార్గదర్శకత్వం, ఆశీస్సులు తమ పాదయాత్రను విజయవంతంగా కొనసాగించడానికి ప్రేరణగా నిలిచాయన్నారు. రోజు నుండి నేటి వరకు స్వామి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాదయాత్ర విజయవంతంగా సాగుతున్నదని భక్తులు ధర్మపతంలో తమ అనుభవాలను పంచుకున్నారు. కష్టాలను సులభంగా అధిగమిస్తూ, భక్తిమార్గంలో భద్రత నడకలతో ముందుకు సాగుతున్న ఈ అయ్యప్ప భక్తుల పయనం భక్తులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం కోసం తమకకు ఆశీర్వాదంగా మారిన ఈ పాదయాత్రలో నిబద్ధత, భక్తి,క్రమశిక్షణ అనేవి అతిపెద్ద ఆదర్శంగా నిలుస్తున్నాయి.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**యాచారం, నవంబర్ 25, ప్రభాత వార్త** యాచారం మండల కేంద్రం లోహరి హర పుత్రుడు కొప్పు బాష గురు స్వామి పదినెట్టంబడి పూజ భక్త జన సందోహం మధ్య ఘనంగా సోమవారం వైభవంగా నిర్వహించారు. ఇబ్రహీం పట్నం నియోజకవర్గం లోని సుమారు అన్ని గ్రామాల నుండీ వందలాది మంది అయ్యప్ప స్వాములు 18వ మెట్టు పడిపూజ కార్యక్రమానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో పాటలు పాడు తూ స్వామివారిని తలుచు కుంటూ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య భాష ఆధ్వర్యంలో ఏర్పాటు అంగరంగ వైభవంగా చేశారు. కార్యక్రమనికి మల్కాజగిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణ రెడ్డి , బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి , బోసుపల్లి ప్రతాప్ , గోగి రెడ్డి లచ్చి రెడ్డి , మర్రి పల్లి అంజయ్య యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ సాంస్కృతిక సారధి అధ్యక్షురాలుగా నియమితులైన దివంగత తెలంగాణ యుద్ధ నౌక గద్దర్ కూతురు జీవి వెన్నెల పదవీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్రెడ్డి పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించారు. (చేవెళ్ళ - ప్రభాతవార్త)

## మాలల మహాపాదయాత్రను జయప్రదం చేయాలి



**ఘట్కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:** మంగళవారం నుంచి మేడ్చల్ జిల్లాలో జరిగే మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయాలని జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్రావు పిలుపునిచ్చారు. ఘట్కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్సీనగర్లోని సిహెచ్ఎల్ఆర్ గార్డెన్స్లో సోమవారం మాలల మహాపాదయాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని ఇచ్చిన తీర్పు నేపథ్యంలో అక్టోబర్ 25న భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు 16 జిల్లాలు 35 నియోజకవర్గాలు 38 రోజుల పాటు మాలల మహాపాదయాత్ర కొనసాగుతుందని నర్సింగ్రావు తెలిపారు. మంగళవారం సిద్దిపేట జిల్లా తు ప్రాన్ నుంచి మేడ్చల్ జిల్లాలోకి ప్రవేశిస్తుందని ఈనెల 27న మేడ్చల్ పూడూర్ నుంచి శామీర్పేట్, ఉప్పరిపల్లి,యాదగిరిపల్లి, 28న కీసర, భోగారం, కొండాపూర్, ఘట్కేసర్, అన్నోజీగూడ, జోడిమెట్ల, నారపల్లి, మేడిపల్లి, బోడుప్పల్ రోడ్డు ఉప్పల్ రింగ్రోడ్డు, 29న ఉప్పల్, హబ్సీగూడ, తార్నాక, మెట్టుగూడల మీదుగా సికింద్రాబాద్ పరేడ్ మైదానం వరకు పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. మాలల సింహగర్జనకు పాదయాత్రగా హైదరాబాద్ చుట్టూ ఉన్న మాల కులబాంధవులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మేడచ్చల్ జిల్లా కన్వీనర్ గుజుక పరశురాం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్రావు, నాయకులు పడిగెం వీరేశం, జిల్లా ఉపాధ్యక్షులు పడిగెం అంజనేయులు, జాతీయ మాలమహానాడు ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు ఎజ్జల రఘు, మండల ప్రధానకార్యదర్శి గుమ్మడి మురళీమోహన్, బండి మహేశ్, మోర జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెరిసిన చిన్నారుల ప్రతిభ.. మురిసిన శిల్పకళా వేదిక



మాకు స్వాతంత్ర్యం కావాలి నాటకాన్ని ప్రదర్శిస్తున్న చిన్నారుల ప్రదర్శన

**షాద్‌నగర్, నవంబరు2, ప్రభాతవార్త:** తమఅభినయంతో చూపరుల ఎదరినీ అలరించి.. తమ డైలాగులతో కరతాళ ధ్వనులను అందు కొని చిన్నారులు మురిపించారు. తమఅద్భుత ప్రతిభతో వీక్షకులను మైమరిపించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని శిల్పారామంలో శిల్పకళా వేదికపై కనిపించిన దృశ్యం ఇది. షాద్‌నగర్ పట్టణానికి చెందిన సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర సాంస్కృతిక సంస్థ ద్వారా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఇక్కడి చిన్నారులు పాల్గొన్నారు. ప్రఖ్యాతి పొందంతో పాటు ప్రభుత్వం నుంచి నంది పురస్కారాన్ని, మాకు స్వాతంత్ర్యం కావాలి నాటికను విద్యార్థులు ప్రదర్శించారు. కళాకారుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యుడు టీవీ రంగయ్య రచన, దర్శకత్వంతో ఈ నాటిక రూపొందింది. విద్యార్థినులు వర్షిణి, వైష్ణవి, యోగిత, వేదశ్రీ, స్వచిత్ర, యశ్విత, జోషితలు తమ చక్కని అభినయంతో ఆద్యంతం అలరించారు. ఈ సందర్భంగా సంస్కార భారతి ముఖ్య సలహాదారులు బెజుగం రమేష్, గౌరవ అధ్యక్షులు కె.రంగనాథం, సంస్థ ప్రధాన కార్యదర్శి శివలను ప్రముఖ నాట్య గురుకు, ఆంధ్ర నాట్య రూపకర్తగా అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన నాట్యాచార్యులు శ్రీకళా కృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా ఈ అవకాశాన్ని కల్పించిన సంస్కార భారతి రాష్ట్ర బాధ్యుడు కెకెవి శర్మ, బెజుగం శ్రీనివాస్, జమాల్‌పూరి నిరంజన్, ప్రజ్ఞ భారతి, కార్యక్రమానికి సహకరించిన సత్యసాయి హైస్కూల్ నిర్వాహకులకు టీవీ రంగయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## వికలాంగుల పెన్షన్‌ను ఆరువేలకు పెంచాలి

### వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు భుజంగరెడ్డి



చిన్నారి కళాకారులతో టీవీ రంగయ్య

**షాద్‌నగర్, నవంబరు 25 (ప్రభాతవార్త) :** వికలాంగులకు పెన్షన్ డబ్బులు పెంచాలని, అదేవిధంగా కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పెన్షన్‌ను ఆరు వేలకు, వృద్ధులు, వితంతువుల పెన్షను నాలుగు వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని పేర్కొన్నారు. పెన్షన్లు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తుందో ప్రజలకు చెప్పాలని తెలిపారు. జె. స్వరాజ్ పార్టీ బర్ల ఆంజనేయులు, డీఎస్‌పీ పార్టీ రవీందర్‌లు ఎన్‌పీఆర్‌డీకి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి జెర్కొని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చేగూరి శేఖర్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షురాలు తాళ్ల నిర్మల, బాలమణి, నర్సింహులు, రవీందర్, రాఘవేందర్, మల్లేష్, జంగయ్య పాల్గొన్నారు.

## మాల సైనికులారా సింహాలై గర్జించండి

### మాలమహానాడు తాలుకా కన్వీనర్ బుచ్చయ్య



మాల సింహ గర్జన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాల మహానాడు నాయకులు

**షాద్‌నగర్, నవంబరు 25 (ప్రభాతవార్త) :** ఏబీసీడీ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేఖంగా మాలమహానాడు నాయకులు సింహాలై గర్జించాలని షాద్‌నగర్ నియోజకవర్గ మాలమహానాడు కన్వీనర్ బుచ్చయ్య పిలుపునిచ్చారు. హలోమాల ఛలోహైదరాబాద్ మాలల సింహగర్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలో మాల ప్రజలను చైతన్య పరుస్తూ కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. నేపథ్యంలోనే వీర్లపల్లి, మొదళ్లగూడ, అన్నారం గ్రామాల్లో సోమవారం హలోమాల ఛలో హైదరాబాద్ పోస్టర్లను గ్రామస్థుల చేత ఆవిష్కరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ తలపెట్టిన మాల సింహగర్జన సమావేశానికి భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బుచ్చయ్య పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ ఎస్సీ వర్గీకరణ చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఏబీసీడీ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేఖంగా అన్ని రాష్ట్రాల్లో మాలలు వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ అర్జున్ కుమార్, మాజీ ఎంపీటీసీ భీష్వ రామకృష్ణ, పాపిరెడ్డిగూడ నర్సింహులు, మేస్త్రీ రాంమూర్తి, రామ్‌చందర్, మహేందర్, మహేష్ మాల, జిల్లా అధ్యక్షుడు విష్ణుమూర్తి, మండల అధ్యక్షుడు శేఖర్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

## కుల గణను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

### 10వ వార్డు మహిళా కౌన్సిలర్ శ్రావణి



కౌన్సిలర్ శ్రావణి గృహంలో సర్వే వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

**షాద్‌నగర్, నవంబరు 25 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కులాల సర్వేను ప్రతిష్మాత్మకంగా తీసుకోవాలని షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు మహిళా కౌన్సిలర్ శ్రావణి అన్నారు. సర్వేలో భాగంగా కౌన్సిలర్ శ్రావణి ఇంట్లో సర్వే నిర్వహించగా ఆమె సర్వే సిబ్బందికి సహకరించి వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

# ఓంకారేశ్వరాలయంలో ఘనంగా అన్నపూజ..

**యాచారం, నవంబరు 25 పభాతవార్త :** మండల పరిధిలోని నందమూరి పరిధిలో ఉన్న ఓంకారేశ్వరాలయంలో దేవాదాయ ధర్మాదాయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఓంకారేశ్వర స్వామి దేవస్థానం ఘనంగా అన్న పూజా కార్యక్రమం సోమవారం చేశారు. గ్రామస్తులు బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కొంగళ్ళజోగిరెడ్డి, గౌతమి విద్యాలయ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, బర్ల శ్రీశైలం సహకారంతో ఘనంగా అన్న పూజా కార్యక్రమం ఆలయ వ్యవస్థాపకులు వెంకటశివకశపన్ లోతు కలిసి నిర్వహించారు. కార్తీక మాసము చివరిసోమవారము పురస్కరించుకొని స్వామివారికి పంచామృత అభిషకాలు, ఫలాభిషేకాలు, పుష్పాభిషే, కాలుషేకాలు తదనంతరం అన్నాభిషేకము అన్న పూజ నిర్వహించడం జరిగింది. స్వామి వారికి ద్వాదశ హారతులు నాగ హారతి, బిల్వ హారతి, నందిహారతి, సింహహారతి ,ఏక హారతి, నుంచి ద్వాదశ హారతులు నక్షత్ర హారతులుతో స్వామి వారికి హారతులు నడుమ భగవాన్ నామస్మరణసౌందర్యలహరి పారాయణం రుద్రా భిషేకము నిర్వ హించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామస్తులు మేడిపల్లి గ్రామస్తులు యాదగిరి గారు నంది వనపర్తి గ్రామస్తులు కంబాలపల్లి రామ్ రెడ్డి, మడపతి సిద్దేశ్వర పంతులు, వన్నవాడ మల్లారెడ్డి, సత్తు మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,రుద్రమ్మ ,ఇతరభక్తులు చేతుల మీదుగా ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. హైదరాబాదు నుంచి వాసవిబృందం మణి కంఠ, సునంద బృందంవారిచే కోలాటాలు సౌందర్యలహరి పారాయణం చేశారు. కొత్తపెల్లి నుంచిగ్రామస్తులు నందివనపర్తినుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారికార్యక్రమాన్నితిలకించి స్వామి వారియొక్క అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యా రని శుభం భూయాత్‌లోకాసమస్తా సుఖినోభవంతుసర్వేజనాసుఖినోభవంతు పేర్కొన్నారు.



పూజ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, జోగి రెడ్డి, శివ పంతులు, మహేందర్

# అనంతగిరి ప్రదక్షిణకు విశేష స్పందన

### -తరలి వచ్చిన వేలాది భక్తులు..

### ప్రదక్షిణలో పాల్గొన్న బిజెపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు



వికారాబాద్ మండలంలోని అనంతగిరి ప్రదక్షిణలో భక్తులు

**వికారాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ప్రతీ సంవత్సరం హిందూ జనశక్తి మాణిక్ ప్రభు సంస్థాన్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే అనంత గిరి ప్రదక్షిణకు విశేషమైన స్పందన వచ్చింది. వేలాదిగా భక్తులు స్వచ్ఛందంగా తరలివచ్చి స్వామివారినామాలు పఠిస్తూ అడుగుఅడుగు కలుపుతూ ముందుకుగా సాగారు. దారి పొడుగునా గిరిప్రదక్షిణలో పాల్గొన్న వారికి ఆయా గ్రామాల ప్రజలు స్వాగతం పలుకుతూ తోచిన విధంగా అల్పహారం, తదితర సౌకర్యాలు కల్పించారు. మాణిక్ ప్రభు సంస్థాన్ బాల మార్తాండ మహరాజ్, అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు, హిందూ జనశక్తి నాయకులతో గిరి ప్రదక్షిణ సోమవారం ఉదయం 5 గంటలకు రాజీవ్ నగర్ లోని భవాణీ మాతఆలయం నుండి ప్రారంభమైంది. గిరి ప్రదక్షిణ మేకల గండి నుండి శుభం ఫంక్షన్‌హాలు, గోదుమగూడా మీదుగా జైదు పల్లి, కేర్‌ెల్లి సత్యసాయి కేంద్రం వరకు చేరుకుంది. అక్కడి నుండి భక్తుల భజనల మధ్య బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి యాత్ర చేరుకుంది. భక్తులు స్వామి వారి ఆలయంలో సామూహిక భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం బండ భావి హనుమాన్ ఆలయం మీదుగా అనంతపద్మనాభ స్వామిఆలయం చేరుకోవడంతో యాత్ర ముగిసింది. ఈగిరి ప్రదక్షిణ యాత్రకు ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ళ పల్లి రమేష్ కుమార్, బీజేపీ నియోజకవర్గకో ఆర్డినేటర్ వడ్ల నందు, సీనియర్ న్యాయవాది గోపాల్‌రెడ్డిలు హాజరు అయ్యారు. హిందూ జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, హిందూ జనశక్తి రంగారెడ్డి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ మాధవరెడ్డి, అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు అమ్రాది నర్సింలు, కొత్తగడి అంజిరెడ్డి, శ్రీదర్ రెడ్డి, నరోత్తం రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, గిడిగే శివరాజ్ యాదగిరి, మోహన్ రెడ్డి, విజయ లక్ష్మి, మాధవిపాల్గొన్నారు.

## చివరి గింజవరకు ధాన్యాన్ని కొంటాం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,

### మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా

**కడ్తాల్, నవంబరు 25, ప్రభాత వార్త:** వచ్చే ఏడాది జనవరి 10వ తేదీ వరకు వరిధాన్య కొనుగోలుకేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులెవరు ఆందోళన చెందవద్దని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేందుకే సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఆమనగల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో వరి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాటగీతా, డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్‌విండో చైర్మన్‌గంపవెంకటేష్ గుప్తాలతోకలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ధాన్యంతూకం వేసిన మూడురోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2330, కాగా రెండో రకానికి రూ. 2300లుగా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి దాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ ఇవ్వనుందని ఇప్పటికే రైతుల ఖాతాలో బోనస్ జమ అవుతుందని ఎమ్మెల్యేగుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు దర్జాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని సూచించారు. డిసిసిబి డైరెక్టర్ గంపవెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగల్ విండోల ద్వారా వరిధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణం మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులను మోసగిస్తే ఎంతటివారైనా సరే చర్యలు తప్పవని వెంకటేష్ గుప్తా హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డైరెక్టర్స్ నరేష్ నాయక్, వసుపుల శ్రీశైలం, సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, బెల్లి వెంకయ్య, చేగురి వెంకటేష్, అగ్రికల్చర్ అధికారి శ్రీలత, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్, రైతులుపాల్గొన్నారు.



వరి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా, గంప వెంకటేష్ గుప్తా తదితరులు

## ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమం ప్రారంభం

**కడ్తాల్ నవంబరు 25, ప్రభాత వార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నవంబర్ 19వ తేది నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో కళాకారులతో కలిసి ప్రారంభించిన యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగాకళాకారులందరూ ఆటపాటల రూపంలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే తమ మెదటి ప్రాధాన్యమని అన్నారు. అరు గ్యారంటీలో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 500 రూపాలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డు ఉన్న వారికి 10లక్షల ఆరోగ్య భీమా పథకం, వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లు నియామక పత్రాలు, స్వయం సహాయక సంఘాలకు నిధులు, ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, మహిళ మండల సమాఖ్య కు నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రం మరియు రైతులకు రెండు లక్షలరైతు రుణమాఫీ మరియు త్వరలోనే రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే విధంగా స్కిల్ యూనివర్సిటీ, రీజినల్ రింగ్ రోడ్ మరియు ఫ్యూచర్ ఫోర్త్ సిటీ వంటి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అభినందనలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, ప్రజా పాలనలో ప్రజలందరూ బ్రహ్మ రథం పడుతున్నారని, రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే తమ మెదటి ప్రాధాన్యమని తెలిపారు. కార్యక్రమంలో కళాకారుల బృందం టీమ్ లీడర్ యాదయ్య, మోహన్, రాజు, అపూర్వ, యాదమ్మ యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లా క్యామ రాజేష్, టౌన్‌అధ్యక్షులు భాను కిరణ్, గ్రామపంచాయతీ సెక్రటరీ రాఘవేందర్, బ్రహ్మచారి, జంగయ్య, బిక్షపతి, నరసింహ, శ్రీనివాస్, శివలింగం, శ్రీకాంత్, వెంకటమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్..

**షాద్‌నగర్ రూరల్, నవంబరు25, (ప్రభాత వార్త ) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఫరూక్ నగర్ మండల ఎలికట్ట గ్రామంలో నిర్వాహిస్తున్న ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు సోమవారం షాద్ నగర్ వ్యవవసాయ మార్కెట్ యార్డు కు మార్చడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ వెల్లడించారు. సందర్భంగా వ్యవసాయమార్కెట్ యార్డు నందు నిర్వహిస్తున్న ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, శితిద్బి దినివీ రఘునందన్ లు సందర్శించి రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉండటంవలన ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావాలి అని రైతులకి సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకొని సన్న వడ్లకి క్వింటాలుకు ప్రభుత్వం ఇచ్చే 500రూ. బోనస్‌ను సద్వినియోగం చేసుకోగలరని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ తేజ్ కుమార్, ప్యాక్స్ ఇంచార్జి అన్వర్ పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలి

### చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీమ్‌భరత్

**చేవెళ్ళ, నవంబరు 25, ప్రభాతవార్త :** చేవెళ్ల పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన బోజనంను అందించాలి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీమ్‌భరత్ సూచించారు. సోమవారం చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామ పరిధిలోని జాతీయ రహదారి పక్కన మిర్జాగూడ గ్రామానికి చేందిన మల్లేష్, కమ్మెట గ్రామానికి చేందిన కుమార్‌లు ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను ముఖ్య అతిథిగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీమ్‌భరత్ పాల్గోని ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్లకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీమ్‌భరత్ రెస్టారెంట్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, కల్తీ లేని బోజనంను తయారు చేయా లన్నారు. జాతీయ రహదారిలో రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం మంచిదని, ప్రయాణికులకు సకాలంలో బోజనంను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో యుత్ కాంగ్రెస్ నాయకులు మద్దెల శ్రీనివాస్, ప్రసాద్, బిజెపి సీనియర్ నాయులుమల్గారివైభవ్‌రెడ్డి, మండలకార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, యువ మెర్చా ఉపాధ్యాక్షుడు అభిలాష్‌బాబు, బండారిచంద్రశేఖర్‌రెడ్డి, శ్రీతంరెడ్డిలు ఉన్నారు.

## వ్యవసాయేతర భూమిగా అనుమతి పొందిన సినీనటుడు ఆలీ



దృవీకరణ పత్రాన్ని తీసుకుంటున్న నటుడు ఆలీ

**నవాబుపేట నవంబరు 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎక్‌మామిడి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్లు 340,341,344,345 లలో ప్రముఖ సినీనటుడు ఆలీకి 5.22 ఎకరాల పట్టాభూమి ఉంది. ఈ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలని ఆయన కొన్నాళ్ళ క్రితం వికారాబాద్ ఆర్డీవోకు ధరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ధరఖాస్తును పరిశీలించి వ్యవసాయభూమిని వ్యవసాయేతర భూమిగా అధికారులు బదలాయించారు. సోమవారం అందుకు సంబధించిన దృవీకరణ పత్రాన్ని తహశీల్దార్ జయరాంనటుడు ఆలీకి తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఇదిఇలా ఉండగా ఈ భూమిలో తంబంధిత గ్రామపంచాయతీ అనుమతిలేకుండా శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఎక్‌మామిడి గ్రామ కార్యదర్శి శోభరాణి నోటీసులు జారీ చేశారు. విధిగా అనుమతులు పొందాలని అధికారులు సూచించారు.

## పరిగి సబ్ జైలును సందర్శించిన జిల్లా సివిల్ జడ్జి శీతల్



జైలు ఖైదీలకు ఇచ్చే ఆహారాన్ని పరిశీలిస్తున్న జిల్లా సివిల్ జడ్జి శీతల్

**పరిగి నవంబరు 25 ప్రభాతవార్త :** పరిగి సబ్ జైలును వికారాబాద్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (సెక్రటరీ, జిల్లా న్యాయ సేవా సంస్థ, వికారాబాద్ జిల్లా) డి.బి.శీతల్ సోమవారం సందర్శించారు. ఖైదీల యోగ క్షేమాలు, ఖైదీల రోజువారీ దినచర్య, వసతుల గురించి జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి శీతల్ మాట్లాడు తూ క్షనికావేశంలో చేసిన తప్పుల వల్ల, మీ కుటుంబ సభ్యులు కూడా క్షోభకుగురవుతారని, మొదటిసారి చేసిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.. జైలు నుండి విడుదల అయిన తర్వాత రెండవసారి జైలుకు రాకుండా సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని, కుటుంబం పట్ల భాధ్యతతో వ్యవరించాలన్నారు. ఆర్థిక స్తోమత లేని పేద ఖైదీలకు జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా డిఫెన్స్ లాయర్ ను ఇచ్చి, బెయిల్ మంజూరు చేయిస్తామన్నారు.. లాయర్‌ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని ఖైదీలు జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను ఉచితంగా పొందవచ్చని తెలిపారు... ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ లాయర్ రాము, వెంకటేష్, శ్రీనివాస్, గౌస్ పాషా, జైలు సిబ్బంది విశ్వనాథరావు, శ్రీను పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనకై వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**దోమ, నవంబరు 25 ప్రభాతవార్త:** మాలలసింహాగర్జన కోసం మాలలందరు పెద్ద ఎత్తున హాజరుకావాలని వికారాబాద్‌జిల్లా మాలమహానాడు సంఘం అధ్యక్షులు వెంకటేశ్ అన్నారు. సోమవారం నాడుదోమ మండల కేంద్రములోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మాలసంహాగర్జన వాల్ పోస్టర్ విడుదలచేశారు. ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ వచ్చేనె 1 వ తేదిన హైద్రాబాద్‌లో జరిగే మాలమహానాడు ఆధ్వర్యములో జరిగే చలో హైద్రాబాద్ సంహాగర్జన కార్యక్రమము చేపట్టడము జరిగిందని అన్నారు. ఈ సమా వేశానికి రాష్ట్ర ముఖ్యనాయకులు హాజరవుతారని మండల ములోనిమాల కులస్తులందరు హాజరుకావాలని కోరారు. కార్యక్రమములో దోమ మండల అధ్యక్షులుహన్మంతు, ఉపాధ్యాక్షులు నర్సి ములు, కార్యదర్శి ఆంజ నేయులు, గంగపురి, శ్రీనివాస్, మహేందర్, వెంకటేశ్ పాల్గోన్నారు.

## మొగిలిగిద్దలో రోడ్డు ప్రమాదం

### టిప్పర్ ఢీకొని బాలుడి దుర్మరణం

### దర్యాప్తు చేస్తున్న సిఐ విజయ్ కుమార్





ప్రమాదానికి కారణమైన టిప్పర్ వాహనం

**షాద్‌నగర్, నవంబరు 25 (ప్రభాతవార్త) :** టిప్పర్ ఢీకొని ఒ యువకుడు మృతి చెందిన సంఘటన షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ చౌరస్తాలో చోటుచేసుకుంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీ31టీఈ2189 నెంబరు గల టిప్పర్ లారీ డ్రైవర్ వాహనాన్ని అజాగ్రత్తగా నడుపుతూ మొగిలిగిద్ద గ్రామానికి చెందిన మహమ్మద్ జమాల్ (14) అనే యువకుడిని ఢీకొనడంతో అక్కడిక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో టిప్పర్ డ్రైవర్ పరారైటన్లు స్థానికులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని షాద్‌నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ బృందం పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

### మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్

**షాద్‌నగర్, నవంబరు 25 (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతుల కోరిక మేరకు షాద్‌నగర్ మార్కెట్ యార్డుకు తరలించామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపర్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, ప్యాక్స్ సీఈవో రఘునందర్‌లు కోరారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించి, తేమశాతం 17 కంటే ఎక్కువ ఉండడం వల్ల ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం వడ్లకు క్వింటాలుకు ఇచ్చే ఐదు వందల బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏఈవో తేజ్ కుమార్, ప్యాక్స్ ఇంచార్జి అన్వర్‌లు పాల్గొన్నారు.

## స్టేడియం అభివృద్ధి వల్ల ఎంతో మేలు

**షాద్‌నగర్, నవంబరు 25 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మినీ స్టేడియం అభివృద్ధి వలన ఈ ప్రాంత విద్యార్థులకు, క్రీడాకారులకు, అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని షాద్‌నగర్‌కు చెందిన సామాజిక వేత్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సురేష్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో మినీ స్టేడియం అభివృద్ధి పనుల కోసం రూ.2.75 కోట్ల నిధుల మంజూరుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మినీ స్టేడియం అభివృద్ధి వలన క్రీడలతో పాటు ఆటలు, శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయని, క్రీడాకారులు ఆటలపోటీల్లో రాణిస్తే ఇవేకాక ఓర్పు, సహనం, ఏకాగ్రత, ఏదైనా సాధించాలనే తపన, మానసిక స్థైర్యం అలవడతాయని, పిల్లలు చదువులోనే కాక జీవితంలో వచ్చే సమస్యలను చాకచక్యంతో ఎదుర్కొనగలరని అనేక అధ్యయనాలు తెలుపుతున్నాయని సురేష్ పేర్కొన్నారు.

## సర్వేలో నమోదు చేసుకోని వారు నమోదు చేయించుకోవాలి

### షాద్ నగర్ పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకన్న

**షాద్‌నగర్ రూరల్, నవంబరు 25, (ప్రభాత వార్త ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య రాజకీయ కుల గణన సర్వే షాద్ నగర్ పురపాలక సంఘ పరిధిలో 28 వార్డులలో రెండు రోజుల్లో ముగియనుందని ఈఅవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని షాద్ నగర్ పుర కమీషనర్ వెంకన్న తెల్పినారు. మరియు ఇట్టి సర్వే చేసే సమయంలో అందుబాటులో లేని వారు తమ వివరాలు నమోదు చేసుకోవాలనుకొనేవారు శ్రీ రాంచందర్ రావు, సి. ఆసిస్టెంట్, ఫోన్ నెం. 9959909909 తో గాని లేదా పురపాలక సంఘ కార్యాలయములో సంప్రదించి మీఏరియాకు సంబందించిన ఎన్యూమరేటర్ వద్ద తమ వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు.

## మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం కాంగ్రెస్

**జిల్లెడు చౌదరిగూడ, నవంబరు 25,(ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం మాటలచెప్పి తప్పించుకునే ప్రభుత్వం కాదని చేతలు చేసి చూపించే ప్రభుత్వమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలెకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు చెప్పిన ఒక్క హామీని సరిగ్గా నెరవేర్చలేదని అన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికలలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేందుకు ఎంతో కృషి చేస్తుందని అన్నారు. మండలంలో గతంలో ఎప్పుడు చేయని అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. అభివృద్ధి వైపు వెల్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన సూచించారు. ఈ విలెకరుల సమావేశంలో బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, సత్య నారాయణరెడ్డి, అంజనేయులు, బాల్‌రాజు, రవి, అన్వర్, వేణు, భాస్కర్, భీమ్‌రాజ్, వెంకటయ్య ఉన్నారు.